

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

బుధవారం

10 సెప్టెంబర్ 2025 పేజీలు : 08


## రీల్స్, వీడియో, ఫోటోగ్రఫీ
# పోటీలకు ఆహ్వానం



నెల్లూరు, మేజర్‌న్యూస్ :

ఈనెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం 2025 సందర్భం గా నెల్లూరు జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ఫోటోగ్రఫీ పోటీలు, రీల్స్, వీడియోల పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా పర్యాటక అధికారి ఉషశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నెల్లూరు జిల్లాలోని పర్యాటక ప్రదేశాలు, సాంస్కృతిక వారసత్వ కోటలు, జలపాతాలు, ఈకో-టూరిజం, స్థానిక వంటకాలు వంటి అంశాలను ప్రోత్సహిస్తూ విద్యార్థులు, ఫోటోగ్రాఫర్లు, సృజనాత్మక ప్రతిభ కలిగిన వారు ఈ పోటీలలో పాల్గొనాలని కోరారు. ఫోటోలు హై రిజల్యూషన్ కలిగి నెల్లూరు జిల్లాలో తీసినవే అయి ఉండాలన్నారు. జెపిజి ఫార్మాట్‌లో అందించాలన్నారు. ఫోటోగ్రఫీ పోటీల్లో పాల్గొనేవారు ఈనెల 20వ తేదీలోపు అందజేయాలని కోరారు. రీల్స్, వీడియోల పోటీలలో పాల్గొనేవారు తమ రీల్స్‌ను 30-90 సెకన్లు (ఇన్‌స్టాగ్రాం), వీడియో వ్యవధి గరిష్టంగా 3 నిమిషాలు ఉండేలా రూపొందించాలని సూచించారు. ఈ పోటీల విజేతలకు ప్రథమ బహుమతి రూ.5 వేలు, ద్వితీయ బహుమతి రూ.3 వేలు, తృతీయ బహుమతి రూ.2 వేల తోపాటు మెమెంటోలు, సర్టిఫికెట్లు ఈనెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అందజేయనట్లు ఆమె చెప్పారు. ఫోటోలు, వీడియోలు, రీల్స్‌ను ఈనెల 20వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగా జిల్లా పర్యాటక శాఖాధికారి కార్యాలయం, 2వ అంతస్తు, బోట్ షికారు క్యాంపస్, బారా షాహిద్ దర్గా దగ్గర, దర్గామిట్ట, నెల్లూరులో అందించాలని ఆమె సూచించారు. పోటీల్లో పాల్గొనదలచిన అభ్యర్థులు తమ వివరాలను 9493668022/ 7780749802లలో నమోదు చేసుకోవాలని, లేనిపక్షంలో క్యూఆర్ కోడ్ ద్వారా నమోదు చేసుకోవాలని జిల్లా పర్యాటక శాఖ అధికారి ఉషశ్రీ తెలిపారు.

## మేయర్ స్రవంతిపై వేటుకు
# ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

- మంత్రి నారాయణకు ఆదేశం
- కసరత్తు ప్రారంభం
- ముహర్తం నవంబర్‌లోనా..




నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :

నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ స్రవంతి జనార్ధన్‌ను ఎట్టకేలకు దించేందుకు కూటమి ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తుంది. ఇప్పటి వరకు మేయర్ దంపతులు వైఎస్ఆర్సిపి నాయకులతో అంటిముట్టనట్టు ఉండటం, తెలుగుదేశం పార్టీ నాయకులతో సహకరిస్తుండటంతో మేయర్ మార్పు ఇప్పట్లో ఉండదన్న భావన అందరిలో నెలకొంది. అయితే తాజాగా మేయర్ దంపతులు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని కలవడంతో తెదేపా నాయకుల్లో, ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి చిర్రెత్తుకు వచ్చినట్లు అయింది. ఈ విషయం తెలిసిన వెంటనే ప్రభుత్వం ఆగమేఘాల మీద నెల్లూరు మంత్రి నారాయణకు, రూరల్ ఎమ్మెల్యే

మిగతా 2







## అన్నదాత పోరుకు..
# పోటెత్తిన రైతులు

- రైతు పోరుకు కదం తొక్కిన అన్నదాతలు
- రైతు సమస్యలను పరిష్కరించాలి
- మాజీ మంత్రి కాకాణి
- జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన వైసీపీ శ్రేణులు

నెల్లూరు, మేజర్‌న్యూస్ :

జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదాత పోరుకు భారీ స్థాయిలో రైతులు తరలిరావడంతో మంగళవారం కలెక్టర్ కార్యాలయం కిక్కిరిసిపోయింది. అన్నదాత పోరును కూటమి ప్రభుత్వం అడ్డుకునేందుకు వైసిపి నాయకులను ఎక్కడ అక్కడికి రానియ్యకుండా దుర్మార్గమైన ఆలోచనలతో అడ్డుకునే ప్రయత్నం చేసినా.. స్వచ్ఛందంగా అన్నదాతలు తరలివచ్చారు. అంతేకాకుండా వైసీపీ ముఖ్య నాయకులను అన్నదాత పోరుకు రానివ్వకుండా

-మిగతా 2లో

## యువతరం ప్రజా జీవితంలో
# చురుకైన పాత్ర పోషించాలి

- స్వార్థ రహిత రాజకీయాలకు శ్రీకారం చుడుదాం
- మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా యువకులు రాజకీయాల్లో రాణించాలి
- కోవూరు నియోజకవర్గ యువతతో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తనయులు డాక్టర్ అర్జున్ రెడ్డి చిట్‌ఛాట్



నెల్లూరు, మేజర్‌న్యూస్ :

దేశ భవిష్యత్తును దిశా నిర్దేశం చేసే శక్తి యువతకు ఉందని డాక్టర్ అర్జున్ రెడ్డి అన్నారు. నెల్లూరు నగరం మాగుంట లేఔట్‌లోని విపిఆర్ నివాసంలో ఆయన కోవూరు నియోజకవర్గ యువ నాయకులతో భేటీ అయి ప్రజా సమస్యలపై చర్చించారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో ఇంటింటి ప్రచారం చేసి తన తల్లి వేమిరెడ్డి

-మిగతా 2లో

# టీడీపీ పరిపాలనలో క్రీడలకు ప్రాధాన్యత కల్పించాం

### సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** టిడిపి ప్రభుత్వ పరిపాలనలో క్రీడా రంగానికి ప్రాధాన్యత కల్పించినట్లు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం ముత్తుకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణం వెనుక వైపున కేటాయించబడిన క్రీడా మైదానంలో ఆర్‌వైఎస్ ముత్తుకూరు ప్రిమియర్ లీగ్ సిజన్-6 పోటీలు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సోమిరెడ్డి ప్రారంభించారు. సర్వేపల్లి టిడిపి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఆర్గనైజర్స్ ఆర్‌వైఎస్ అండ్ గిరి, శ్రీను లెవన్స్ ఆధ్వర్యంలో పోటీలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు ఆర్‌వైఎస్ అండ్ గిరి, శ్రీను లెవన్స్ తెలియజేశారు. ఎమ్మెల్యే సోమిరెడ్డికి నిర్వాహకులు స్వాగతం పలికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి తన చేతుల మీదగా పావురాలను ఎగురవేసి పోటీలు ప్రారంభించారు. కీర్తిశేషులు అక్కయ్య ప్రసాద్, జి హరి ప్రసాద్ రెడ్డిల జ్ఞాపకార్థంగా రక్తదానం శిబిరం ఏర్పాటైంది. నేస్తం ఫౌండేషన్ రక్త దాతల ద్వారా రక్తాన్ని సేకరించింది. యువత స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడారు. తమ పరిపాలనలో క్రీడారంగంతో పాటు వ్యవసాయం అభివృద్ధి చెందిందని ఎమ్మెల్యే అన్నారు. వైకాపా ప్రభుత్వంలో వ్యవసాయ రంగం నిర్వీరమైనట్లు విమర్శించారు. మండల కేంద్రంలోని గురుకుల కళాశాలకు సిఎస్‌ఆర్ నిధులతో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఎమ్మెల్యే సోమిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ, సురేంద్ర, మండల పార్టీ అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్, జనరల్ సెక్రెటరీ శ్రీధర్ రెడ్డి, పార్టీ నాయకులు దండు శ్రీనివాసులు, దీనయ్య, రాగాల శివకృష్ణ, బొలిగర్ల శ్రీనివాస్ యాదవ్, కృష్ణపట్నం ఆలయాల చైర్మన్ మామిడాల శ్రీనివాసులు, తహసిల్దార్ స్వప్న, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత పోరుకు పోటెత్తిన రైతులు

(మొదటి పేజీ తరువాయి)

పోలీసులు ముందస్తుగా నోటీసులు జారీ చేసి అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు కూటమి ప్రభుత్వ అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అన్నదాత పోరు కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలోని రైతులు అనేక రకాలైన ఇబ్బందులకు, రోదనలకు గురవుతున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతులకు అండగా నిలవాలనే లక్ష్యంతో అన్నదాతలతో కలిసి నడిచిందన్నారు. ప్రతి రెవిన్యూ డివిజన్ల పరిధిలో రైతుల సమస్యలను పరిష్కరించాలని ఆర్డీవోలకు వినతి పత్రం అందించేందుకు కార్యక్రమం చేపట్టామన్నారు. నెల్లూరు నగరం సర్వేపల్లి, నెల్లూరు రూరల్, కోవూరు నియోజకవర్గాలకు సంబంధించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆనవాయితీ ప్రకారం, మహనీయుడు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, రాజ్యాంగ స్ఫూర్తితో జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చి రైతుల సమస్యలపై వినతి పత్రం అందజేసినట్లు చెప్పారు. రైతుల సమస్యలపై కలెక్టర్‌కి వినతి పత్రం అందించేందుకు రైతులతో కలిసి రావడానికి అనుమతి కోరితే, అర్ధరాత్రి నిబంధనలను పెడుతూ, అధికారులు ఉత్తర్వులు పంపడం దుర్మార్గమన్నారు. రైతు సమస్యలపై మాట్లాడకూడదు, 15 మంది కంటే మించి, కార్యక్రమంలో పాల్గొనకూడదనే నిబంధనలు పెట్టడం దుర్మార్గం అన్నారు. అన్నదాత పోరు కార్యక్రమంలో పాల్గొనకుండా, చెక్‌పోస్టులు పెట్టడం, హౌస్ అరెస్టులు చేయడం, ఎక్కడికి అక్కడ రైతులను అడ్డుకున్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేస్తూ ప్రశ్నిస్తే కక్ష సాధింపులు.. ప్రశ్నించే వారి గొంతు నొక్కే ప్రయత్నం చేయడం దుర్మార్గమని తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రైతులు ఎన్నడూ రోడెక్కలేదన్నారు. ఏ సీజన్‌లో రైతులు నష్టపోతే, ఆ సీజన్‌లోనే, నష్టపరిహారం అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డిదేన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఎరువుల కోసం రైతులు ఎక్కడికి వెళ్లవలసిన అవసరం లేకుండా రైతు భరోసా కేంద్రాల ద్వారా అందజేశామని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో 270 రూపాయలు ఉన్న యూరియా బస్తా, 600 రూపాయలకు కూడా దొరకని పరిస్థితి ఏర్పడిందన్నారు. చంద్రబాబు అధికారులతో సమావేశాలు పెట్టి, రైతులు యూరియా కష్టాల గురించి మాట్లాడకూడదని బెదిరించడం సమంజసం కాదన్నారు. రాష్ట్రానికి కూటమి ప్రభుత్వం తెచ్చిన లక్షల టన్నుల యూరియా రైతులకు అందకుండా ఏమైపోయిందని ప్రశ్నించారు. 50 శాతం కంటే మించి, యూరియా ప్రైవేట్ వ్యాపారులకు ఇచ్చామని వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడటం రైతుల కడుపు కొట్టడమే అన్నారు. కూటమి ప్రభుత్వంలో కమీషన్లకు కక్కుర్తిపడి, రైతులను ఇబ్బందులు పెడుతూ, 200 కోట్ల రూపాయలు చేతులు మారాయని ఆరోపించారు. రైతులు అతివృష్టి, అనావృష్టితో నష్టపోతుంటే, కూటమి ప్రభుత్వం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తుందన్నారు. వ్యవసాయం శుద్ధ దండగ అనే చంద్రబాబు, ఎప్పుడు అధికారంలో ఉన్నా రైతులకు అరిష్టమేనన్నారు. మహానేత వై.యస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రంలో వ్యవసాయం పండగలా చేస్తే, జగన్మోహన్ రెడ్డి రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని ఆచరణలో చేసి చూపించారు. నెల్లూరు జిల్లాలో రైతుల రెండో పంటకు సంబంధించి గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడిపోతున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో పుట్టి(850కేజీలు) ధాన్యం 24వేలకు సంతోషంగా అమ్ముకుంటే, కూటమి ప్రభుత్వంలో 15వేలకు కూడా అడిగే వారు లేరని రైతులు మొరపెట్టుకుంటున్నాట్లు చెప్పారు. పంట దిగుబడికి వచ్చి 10 రోజులు కావస్తున్నా, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం నుండి అధికారులకు ఆదేశాలు రాకపోవడం చూస్తుంటే రైతుల పట్ల కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధి అర్ధమవుతుంది. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయకపోతే దళారులు రైతులను దోచుకుంటున్నారు. రైతులు ఎకరానికి 25 వేల రూపాయలు నష్టపోతున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి 3 వేల కోట్ల రూపాయలతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి, రైతులకు అండగా నిలిచారని చెప్పారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో వ్యాపారులు మార్కెట్ రేటు కంటే 25 శాతం ఎక్కువ రేటు పెట్టి ధాన్యం కొన్న పరిస్థితి వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వంలో గిట్టుబాటు ధర లేక నష్టపరిహారం అందక ఆత్మహత్యలే శరణ్యమంటూ రైతులు బోరుమని విలపిస్తున్న పరిస్థితిని తెలిపారు. ఆరుకాలం కష్టపడి పండించిన రైతుల పంట గురించి ఆలోచన చేయకుండా, బనకచర్ల ప్రాజెక్టు కోసం చంద్రబాబు ఆరాట పడటం చూస్తుంటే, కమీషన్ల కోసం అమరావతిని ఎలా బంగారు బాతులా చేసుకున్నాడో అదే తీరును బనకచర్ల ప్రాజెక్టు విషయంలో అవలంభిస్తున్నాడు. రైతులకు అవసరమైన యూరియా సహా, అన్ని రకాల అవసరాలను రైతు సేవా కేంద్రాల ద్వారా అందించాలని డిమాండ్ చేశారు. యూరియా బ్లాక్ మార్కెట్‌ను నిరోధించాలని సూచించారు. రైతులు పండించిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. ఉచిత బీమా పథకంలో ఈక్రాప్ విధానాన్ని కొనసాగించి రైతులకు నష్టపరిహారం అందించాలని కోరారు. వర్షాలకు దెబ్బతిన్న పంటలకు వెంటనే నష్టపరిహారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర వైసీపీ మహిళ నాయకులు కాకాణి పూజిత, ఆనం విజయ్ కుమార్ రెడ్డి, జడ్పీ చైర్మన్ అరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.



## మేయర్ స్రవంతిపై వేటుకు.. ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)



శ్రీధర్ రెడ్డికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిసింది. మేయర్ మార్పుకు అవిశ్వాసం పెట్టి తొలగించాలని ప్రభుత్వ పెద్దల నుంచి స్పష్టమైన ఆదేశాలు వచ్చినట్లు తెలిసింది. ఇందుకుగాను నవంబర్లో ముహూర్తం ఖరారు చేస్తున్నట్లు తెలిసింది. నగర మేయర్ స్రవంతి జనార్ధన్ దంపతులు ఉన్నట్లుండి వైఎస్‌ఆర్సిపి వైపు మొగ్గుచూపి, ఆపార్టీ నాయకులతో సంప్రదింపులు జరపడం కార్పొరేషన్లో ఆసక్తి రేకెత్తిస్తోంది. మొత్తం మీద మున్సిపల్ కార్పొరేషన్ రాజకీయం మేయర్ మార్పు విషయంలో రక్తి కట్టిస్తుంది. ఏమి జరుగుతుందో వేచి చూస్తే కాని తెలియదు.

### యువతరం ప్రజా జీవితంలో

## చురుకైన పాత్ర పోషించాలి



(మొదటి పేజీ తరువాయి)

ప్రశాంతి రెడ్డి విజయంలో కీలక పాత్ర పోషించిన అర్జున్‌రెడ్డికి నియోజకవర్గవ్యాప్తంగా యువతతో మంచి సంబంధాలున్నాయి. వృత్తి రీత్యా డాక్టర్ అయిన అర్జున్ రెడ్డి.. హైదరాబాదులో ఉన్నప్పటికీ నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ తన తల్లి ప్రశాంతి రెడ్డి ద్వారా స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుంటారు. నెల్లూరుకు వచ్చిన ప్రతిసారి ఎన్నికల సందర్భంగా తనతో కలిసి పని చేసిన కార్యకర్తలను కలిసి వారి సాధక బాధలతో పాటు స్థానిక ప్రజా సమస్యలు తెలుసుకుంటుంటారు. ఈ సందర్భంగా యువనేత డాక్టర్ అర్జున్ రెడ్డి కోవూరు, ఇందుకూరు పేట, బుచ్చిరెడ్డి పాళెం, కొడవలూరు, విడవలూరు మండలాల నుంచి వచ్చిన యావతను ఉద్దేశించి మాట్లాడుతూ.. యువతరం ప్రజా జీవితంలో చురుకైన పాత్ర పోషించాలని కోరారు. యువత స్వార్ధ రహిత రాజకీయాలకు శ్రీకారం చుట్టాలని ఆయన పిలుపునిచ్చారు. మంత్రి లోకేష్‌ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా యువకులు రాజకీయాల్లో రాణించాలన్నారు. ప్రజలకు సేవ చేయడం కోసమే ప్రత్యక్ష రాజకీయాలలోకి వచ్చిన తన తల్లి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి అండగా ఉంటూ తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలని డాక్టర్ అర్జున్ రెడ్డి కోవూరు నియోజకవర్గ యువతకు దిశానిదేశం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోవూరు, ఇందుకూరు పేట, బుచ్చిరెడ్డి పాళెం, కొడవలూరు, విడవలూరు టిడిపి మండల అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, బెజవాడ జగదీష్, నాపా వెంకటేశ్వర్లు నాయుడు, ఏటూరి శ్రీహరి రెడ్డి టిడిపి నాయకులు మోర్ల మురళి, కెవి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

### అర్జున్ రెడ్డితో విడవలూరు యువత భేటి :

విడవలూరు మండల టిడిపి ఇంచార్జ్ అడపాల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో టిడిపి యువ నాయకులు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తనయులు డాక్టర్ అర్జున్ రెడ్డిని కలిశారు. రాజకీయాలలో యువత పోషించాల్సిన క్రియాశీలక పాత్రపై వారు చర్చించారు. ప్రజలతో మమేకమై స్థానిక సమస్యల పరిష్కారంతో పాటు తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలని ఆయన విడవలూరు మండల యువ నాయకులను కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఏపూరు సుధీర్, మండల యువత అధ్యక్షులు శరత్, పార్లపల్లి గ్రామ అధ్యక్షులు ఏసేబు, పార్లపల్లి గ్రామ ప్రధాన కార్యదర్శి వెంకటరమణయ్య, విడలూరు మండల నాయకులు ఆవుల వాసు పాల్గొన్నారు.



# జలదంకిలో వ్యవసాయ కార్మిక సంఘం మహాసభ



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి లోనీ స్థానిక చెంచు రెడ్డి భవన్లో మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం అఖిలభారత మండల ఆరో మహాసభ జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్కే కాజా బి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి ఆంటోనీ బాబు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల హక్కుల కొరకు, ఉపాధి హామీ అమల కొరకు సంఘటితంగా పోరాడాలని అప్పుడు మాత్రమే మన జీవన పరిస్థితి మెరుగు పడుతుంది అని తెలియజేశారు. సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లూరు మాల్యాద్రి మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులు భూమి కొరకు, ఉపాధి కొరకు, అధిక ధరలు తగ్గాలని, మద్యం నియంత్రించాలని, రేషన్షాపుల్లో 14 రకాలు వస్తువులు ఇవ్వాలని, కుల వివక్షత నివారించాలని తదితర సమస్యలో పరిష్కారం కొరకు దళితులు అట్టడుగు వర్గాలు బీసీలు అందరూ ఐక్యమై ఆందోళనలోకి రావాలని అప్పుడు మాత్రమే పాలకవర్గాలు కొన్ని సంక్షేమ కార్యక్రమాలు చేస్తారన్నారు. రైతు సంఘం జిల్లా నాయకులు గడ్డం మాల్యాద్రి మాట్లాడుతూ రైతులు వ్యవసాయ కార్మికులు ఐక్యమై పోరాడి గ్రామ సేవలో అభివృద్ధికి కృషి చేయాలన్నారు. వ్యవసాయం దెబ్బతిన్నటువంటి ఈ రోజుల్లో వ్యవసాయ కూలీల బతుకు తెరువు మరింత ఇబ్బందిగా తయారవుతుందని, వ్యవసాయాన్ని నిలబెట్టుకునే దానికి రైతులు వ్యవసాయ కార్మికులు ఐక్యమై పోరాడాలని, ఆదానీ, అంబానీలకు పొలాలను అప్పజెప్పే రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ విధానాలతో వ్యతిరేకంగా పోరాటమే సరైనదని తెలియజేశారు ఈ సందర్భంగా నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. బత్తల నరసింహ అధ్యక్షులుగా, ఆంటోనీ బాబు కార్యదర్శులతో పాటూ ఏడుగురు నూతన కమిటీని ఎన్నుకున్నారు.

# ఈ-పంట నమోదు చేసుకుంటేనే యూరియా



- సమస్య అధిగమించేందుకు టోలీ నెంబర్ ఏర్పాటు
- జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఈ-పంట నమోదు చేసుకుంటేనే రైతులకు యూరియా అందజేస్తామని జిల్లా వ్యవసాయాధికారి పుట్టా సత్యవాణి పేర్కొన్నారు. మం గళవారం స్థానిక వ్యవసాయ సహాయ సంచాలకుల కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆమె విలేఖరులతో మాట్లాడుతూ జిల్లాలో య మారియా అధిక వినియోగం వల్ల వచ్చే ఆనర్ధాలను వ్యవసాయ, ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ అవగాహన కార్యక్రమాలు అక్టోబరు 31వ తేదీ వరకు కొనసాగుతాయన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో యూరియా కావాల్సిన రైతులు ఖచ్చితంగా ఈ పంట నమోదు చేస కోవాలన్నారు. యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడవద్దని, అవసరమైన రైతులకు తప్పనిసరిగా యూరియా అందజేస్తామన్నారు. వ్యవసాయ పంటలకు మాత్రమే య మారియా అందజేస్తామని, పశుగ్రాసం, జామాయిల్ పంటలకు యూరియా అందించే ప్రసక్తే లేదన్నారు. కౌలు రైతులు కౌలుకార్డులు పొంది ప్రభుత్వం అందించే సంక్షేమ ప ధకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సోమవారం ఉదయగిరిలో చేపట్టిన యూరియా కొన్ని ఇబ్బందులు తలెత్తాయని, భవిష్యత్తులో అవి లేకుండా చర్యలు చేపడతామన్నారు. ఉదయగిరి సబ్ డివిజన్కు అవసరమైన యూరియాను త్వరలో పంపిణీ చేస్తామన్నారు. రైతులు యూరియా సమస్యను అధిగమించేందుకు 8331057285 టోలీ నెంబర్ను ఏర్పాటు చేశామన్నారు. అవసరమైన రైతులు సంబంధిత వ్యవసాయ కార్యాలయాన్ని లేదా టోల్ నెంబర్ను సంప్రదించాలన్నారు. జిల్లాలో 10.34 లక్షల సర్వేనెంబర్లను ఈ-పంట నమోదు చేయాల్సి ఉండగా ఇప్పటివకు 2 లక్షల సర్వేనెంబర్లలో ఈ-పంట నమోదు పూర్తయిందన్నారు. ఈనెలాఖరుకు ఈ-పంట నమోదు కార్యక్రరమాన్ని పూర్తి చేస్తామన్నారు. తొలుత గుడినరవ రైతుసేవా కేంద్రంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఏడీఏ లక్ష్మీమాదవి డిప్యూటేషన్పై కడపకు బదిలీపై వెళ్లడంతో ఆమెను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏడీఏలు నర్సోజీరావు. చెన్నారెడ్డి, ఏవోలు సునీల్, మదన్, విజయబాస్కర్, ఏఈవోలు భోగ్యం సుధీర్కు మార్, రాజశేఖర్రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆదేశాలతో యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకున్న ట్రాన్స్‌కో

**జలదంకి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాలతో గోపన్నపాలెం రైతుల కష్టాలు తీరాయి. గోపన్నపాలెం గ్రామం పరిధిలోని పొలాలలో ఉన్న విద్యుత్ లైన్లు తుప్పు పట్టిపోయి, విద్యుత్తు సరఫరా కు అంతరాయం కలగడంతో పాటు, విద్యుత్ లైన్ లు తెగి అనేకసార్లు రైతులు ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. వివరాల్లోకి వెళితే గోపన్నపాలెం పొలాలలో ఉన్న ఐదు ట్రాన్స్ఫార్మర్ల పరిధిలో 25 విద్యుత్ మోటార్ కలెక్షన్లు ఉన్నాయి. ఎన్నో సంవత్సరాల క్రితం ఏర్పాటైనవి కావడంతో విద్యుత్ సరఫరా లో తీవ్ర అంతరాయం ఏర్పడుతుండేది. విద్యుత్ శాఖ అధికారులకు కూడా తీవ్ర తలనొప్పిగా మారింది. ఈ క్రమంలో రైతులు గత ప్రభుత్వంలో ఎన్నో దఫాలుగా నూతన విద్యుత్తు లైను ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. అయినా కూడా పట్టించుకోకపోవడంతో, ఇటీవల గ్రామ రైతులంతా తమ్మినేని మహేశ్వరరావు, గండు వెంకటరామిరెడ్డిల ఆధ్వర్యంలో తాము పడుతున్న విద్యుత్ కష్టాలను ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కాకర్ల విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడారు. జలదంకి మండలం విద్యుత్ శాఖ ఏఈ సునీల్ ఎమ్మెల్యే ఆదేశాలతో మంగళవారం నూతన వైర్లు, స్తంభాలను వేయించారు. ఎమ్మెల్యే చర్యలతో తమ కష్టాలు తీరాయని, ఇక పంటలు పండించుకునేందుకు ఇబ్బందులు లేవంటూ రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## విద్యార్థులకు పూర్వ విద్యార్థులు సాయం




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ముత్తుకూరు మండల కేంద్రంలోని ఈదురు ఈశ్వరమ్మ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పూర్వ విద్యార్థులు సాయం చేశారు. 2002- 2007 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు మంగళవారం హై స్కూల్‌కు చెందిన 25 మంది విద్యార్థులకు జెర్సీలు అందజేశారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సమక్షంలో ఇచ్చారు. అదే విధంగా హ్యాండ్ బాల్, త్రో బాల్ క్రీడలకు అవసరమైన సామాగ్రిని పూర్వ విద్యార్థులు అందజేశారు. అంతేకాకుండా సరస్వతి దేవి విగ్రహానికి అవసరమైన సదుపాయాలు కల్పించారు. పూర్వ విద్యార్థులు సుమారు 30వేల రూపాయలకు ఖర్చుపెట్టినట్లు హెడ్మాస్టర్ ఈ సందర్భంగా తెలియజేశారు. త్వరలోనే ఫౌండేషన్ ఏర్పాటు చేస్తామని తద్వారా అవసరమైన సాయం చేస్తామని పూర్వ విద్యార్థుల బృందం తెలిపింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలలను పర్యవేక్షించిన

## డైట్ లెక్చరర్ ఎం.పద్మజ



**జలదంకి, మేజర్‌న్యూస్ :** పాఠశాలల అకాడమిక్ మానిటరింగ్ విషయమై మంగళవారం జలదంకి మండలంలోని మోడల్ ప్రైమరీ స్కూల్ (మెయిన్)ను డైట్ లెక్చరర్ ఎం పద్మజ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డైట్ లెక్చరర్ ఎం. పద్మజ మాట్లాడుతూ.. పాఠశాల పరిసరాల వాతావరణం బాగుందని, డొక్కా సీతమ్మ మధ్యాహ్న పథకంను సక్రమంగా అమలు జరుగుతుందని, విద్యార్థులు అభ్యసనా సామర్థ్యాలు బాగున్నాయని తెలియజేశారు. అదేవిధంగా 'సి' 'డి' గ్రేడ్ విద్యార్థుల మీద ప్రత్యేక శ్రద్ధ వహించవలెనని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. ఇమాన్యుల్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## హెూల్ సేల్ ఎర్రగడ్డ దుకాణాలను తనిఖీ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పౌరసరఫరాల అధికారి ఎన్. విజయ కుమార్, మార్కెటింగ్ ఏడిటి అనితా కుమారి, నెల్లూరు రూరల్ సివిల్ సప్లయి డిప్యూటీ తహసీల్దార్ షైక్ జమీర్ భాష నెల్లూరు పరిధిలోని హెూల్ సేల్ ఎర్రగడ్డ దుకాణాలను తనిఖీ చేయడం జరిగింది. అనంతరం డిఎస్ఓ కర్నూలు జిల్లాలోని ఎర్ర గడ్డలను దిగుమతి చేసుకోవాలని తెలిపారు. అలాగే రిటైల్ ద్వార సదరు ఎర్ర గడ్డలను నిర్ణీత ధరలకు ప్రజలు ఎక్కువగా కొనేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నరసన్నా మీ సాయం మరువమన్నా..

## కాలనీవాసుల హర్షం వ్యక్తం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** నరసన్న మీ సాయం మేము మరువమన్నా అంటూ చింతలపాలెం బీసీ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. చింతలపాలెం బీసీ కాలనీవాసులు గత మూడు నెలలుగా త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో కాలనీవాసులు అధికారులను కలిసేందుకు వింజమూరుకు విచ్చేసిన క్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గూడా నర్సారెడ్డి వారి సమస్యను విని చెలించిపోయి వెంటనే ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దృష్టికి తీసుకెళ్లారు. అధికారులతో మాట్లాడి త్రాగునీటి సమస్య పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. అలాగే కాలనీవాసులు గ్రామంలో విద్యుత్తు స్తంభాలు విరిగిపోయాయని వాటి స్థానంలో నూతన స్తంభాలను ఏర్పాటు చేయాలని కోరడంతో వెంటనే ట్రాన్స్ కో అధికారులతో గ్రామంలో నెలకొన్న అత్యవసర సమస్యను వివరించి వెలువెంటనే రెండు స్తంభాలను ఇప్పించడంతో కాలనీవాసుల్లో ఆనందం పెల్లుబికింది. ఈ క్రమంలో వారు వింజమూరుకు విచ్చేసి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు ధన్యవాదాలు తెలుపుతూ కన్వీనర్‌ను శాలువా పూలమాలతో సత్కరించారు. అలాగే గ్రామంలో సిసి రోడ్లు ఏర్పాటు చేయించాలని ఆయనకు విన్నవించారు. ఆ గ్రామంలో ఉన్న ఏ సమస్యనైనా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు నిరంతర కృషి చేస్తానని వారికి తెలిపారు.

## వెంకటాచలంలో గిడుగు, కాళోజి జయంతి ఉత్సవాలు




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** తెలుగు ప్రాచీన విశిష్ట అధ్యయన కేంద్రంలో గిడుగు రామ్మూర్తి, కాళోజీ నారాయణరావుల జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన సదస్సును సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. రెండు రోజులపాటు జరగనున్న ఈ కార్యక్రమంలో మాడభూషి సంపత్ కుమార్, ఆచార్య ఆర్వీఎస్ సుందరం, ఆచార్య అల్లం శ్రీనివాసరావు, ఆశాజ్యోతి, రాజగోపాల చక్రవర్తి ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "మైసూరులో ఉన్న తెలుగు ప్రాచీన విశిష్ట అధ్యయన కేంద్రాన్ని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చొరవతో సర్వేపల్లి నియోజకవర్గానికి తీసుకొచ్చారు. ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిపైనే ఉంది" అన్నారు.అలాగే, తెలుగు భాషాభివృద్ధికి అవసరమైన శిక్షణా కార్యక్రమాలను నిర్వాహకులు చేపట్టాలని సూచించారు.

# రైతులు యూరియా వాడకం తగ్గించేందుకై అవగాహన




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలోని రైతులు యూరియా వాడకాన్ని తగ్గించుకోవాలని వ్యవసాయ శాఖ ఏడిఏ శేషగిరిరావు తెలిపారు మంగళవారం మండలంలోని చాకలికొండగ్రామ సచివాలయంలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో యూరియా అధిక వాడకం వలన కలిగే అనర్థాలను తెలియజేసేందుకు రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియాను అధికంగా వాడడం వలన పంటకు చీడపీడలు ఆశించి భూమి నిస్సారమవుతుందని అందుచేత భూమి ఆరోగ్యాన్ని కాపాడేందుకై జీవ ఎరువులు నువ్వు సేంద్రియ ఎరువులను వాడాలన్నారు యూరియా అధికంగా వాడడం వలన మొక్కలు పొడవుగా పెరిగి బలహీనమవుతాయని తెలిపారు ఆకులు ఎక్కువగా పెరిగి గింజ శాతం తగ్గుతుందన్నారు పురుగు వ్యాధి దాడి ఎక్కువవుతుందని తెలిపారు. నేల భూసారం కూడా తగ్గిపోయి మీరు పర్యావరణం కలుషితం అవుతుందని తెలిపారు. రైతుకు ఖర్చు పెరిగే లాభాలు సదుపాయం తెలిపారు వ్యవసాయ శాఖ సిఫారసు మేరకు యూరియాను ఉపయోగిస్తే నాణ్యమైన పంట దిగుబడి పొందవచ్చు తెలిపారు మండల వ్యవసాయ అధికారి వాసు మాట్లాడుతూ.. తక్కువ మోతాదులో యూరియాను ఉపయోగించడం వల్ల పంటలో పిలకలు సమృద్ధిగా ఏర్పడి, గింజ ఉత్పత్తికి దోహదపడుతుందన్నారు. వేర్లు బలంగా పెరిగి మొక్క నేలలో గట్టిగా స్థిరంగా నిలబడి పోషకాలు, నీటిని సమర్థంగా గ్రహిస్తాయని తెలిపారు. చేయడం పేడలను అరికట్టడంలో నత్రజని నానో యూరియా ఎరువులను వాడినట్లయితే భూమి ఆరోగ్యవంతంగా ఉంటుందన్నారు. ఏపీ సీఎన్ ఎఫ్ ప్రత్యామ్నాయంగా పొలంలో చల్లుకోవాల్సిందిగా ఆయన తెలిపారు. పిఎండిఎస్ కిట్లను 10కేజీలు 650 రూపాయలకు సరఫరా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. డివిజనల్ అధికారి అంజిరెడ్డి మాట్లాడుతూ.. రసాయన ఎరువులు పురుగుమందులు వాడి పండించిన పంటలను ఆహారంగా తీసుకున్నప్పుడు వారికి అనేక అనారోగ్య పరిస్థితులు కలుగుతాయని ఆయన అన్నారు. పంటకు వచ్చు చీడపీడలను నియంత్రించేందుకు ప్రకృతి సిద్ధమైన పోషకాలు, పురుగులు తెగుళ్ల నివారణకు ప్రత్యామ్నాయంగా కషాయాలు ఏపీ సీఎన్ అఫ్ సంస్థ వద్ద సిద్ధంగా ఉన్నాయన్నారు రైతులందరూ విధిగా తాము వేసిన పంటలను నమోదు చేసుకోవాలని దాని ద్వారా వ్యవసాయ పరికరాలు విత్తనాలు ఎరువులు సరఫరా చేయబడతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విఏఏ శారద ఏపీ సీఎన్ ఎఫ్ సిబ్బంది రైతులు తదితరులు ఉన్నారు.

## సొసైటీ సహకార బ్యాంకు ఛైర్మన్‌ను కలిసిన కదిరి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరులోని జిల్లా కేంద్రసహకార బ్యాంక్ కార్యాలయంలో మంగళవారం సొసైటీ సహకార బ్యాంకు ఛైర్మన్ మెటుకూరు ధనుంజ రెడ్డిని కలిగిరి సొసైటీ అధ్యక్షులు కదిరి వెంకట రంగారావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో సన్మానించారు. కలిగిరి సొసైటీ అభివృద్ధికి రైతుల సంక్షేమం కోసం ఇబ్బందులు లేకుండా యూరియా సక్రమంగా అందే విధంగా చూడాలని ధనుంజయ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఆయన సానుకూలంగా స్పందించి యూరియా రైతులకి అవసరమైన మేర అందిస్తానని తెలిపినట్లు కదిరి తెలిపారు.

## సహకార బ్యాంకు ఛైర్మన్‌ను కలిసిన చల్లా



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరులోని జిల్లా కేంద్రసహకార బ్యాంక్ కార్యాలయంలో మంగళవారం సొసైటీసహకార బ్యాంకు ఛైర్మన్ మెటుకూరు ధనుంజరెడ్డిని వింజమూరు సొసైటీ అధ్యక్షులు చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో సన్మానించారు. వింజమూరు సొసైటీ అభివృద్ధికి రైతుల సంక్షేమం కోసం ఇబ్బందులు లేకుండా యూరియా సక్రమంగా అందేవిధంగా చూడాలని ధనుంజయ రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఆయన సానుకూలంగా స్పందించి యూరియా రైతులకి అవసరమైన మేర అందిస్తానని తెలిపినట్లు చల్లా తెలిపారు.

# ఎయిడ్స్‌పై అవగాహన



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఎయిడ్స్‌పై అవగాహనా కార్యక్రమాలలో భాగంగా జిల్లా కలెక్టర్ వారి అనుమతితో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం, వైద్య ఆరోగ్య శాఖ, స్పోర్ట్స్ అథారిటీ, రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం 17నుండి 25 సంవత్సరాల వయస్సుకలిగిన విద్యార్థులు మగ, ఆడ, ట్రాన్స్‌జెండర్ విభాగాలలో విడి విడిగా 5కిమీపరుగు పందెం (మారథాన్) ఉదయం 8 గంటలకు నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం వద్ద నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి వి.సుజాత పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యువత హెచ్ఐవి, సుఖవ్యాధులు పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లెప్రసి. ఎయిడ్స్ అండ్ టీబీ ఆఫీసర్ డాక్టర్ ఎస్.కె ఖాదర్‌వలీ మాట్లాడుతూ.. యువత ఎక్కువగా హెచ్ఐవి వ్యాధి భారిన పడుతున్నారని, ర్యాలీ, క్విజ్, ఐఐసి కాంపెయిన్ వంటి కార్యక్రమాల ద్వారా అవగాహన కలిగిస్తున్నామని, యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్, సెట్నెల్ సీఈఓ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అర్జీపై స్పందించిన కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్న ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు స్థానిక 17వ డివిజన్ అయోధ్య నగర్ ప్రాంతంలో మంగళవారం పర్యటించారు. అనంతరం స్థానిక సుబేదార్ పేట, నక్కలోళ్ల సెంటర్ ప్రాంతంలో మరొక ఫిర్యాదుకు సంబంధించి పర్యటించారు. ఫిర్యాదుదారులతో కమిషనర్ ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించాలని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ వేణు, రెవెన్యూ ఆఫీసర్ సమ్మద్, నగరపాలక సంస్థ అధికారులు, స్థానిక 3వ పట్టణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యా రంగంలో భారతీయ జ్ఞాన వ్యవస్థ సమన్వయంపై చర్చ




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** జాతీయ విద్యా విధానం–2020 (ఎన్ఈపి 2020)లో భాగంగా భారతీయ జ్ఞాన వ్యవస్థ (ఇండియన్ కనౌలెడ్జి సిస్టమ్–ఐ కె యస్)ను విద్యా రంగంలో అనుసంధానం చేయడం లక్ష్యంగా విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో మంగళవారం ప్యానల్ చర్చను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా, రిజిస్ట్రార్ డా. కె.సునీత విశిష్ట అతిథిగా, ఆర్ఐఈ ప్రిన్సిపాల్ ఆచార్య బి. రమేష్ బాబు గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఐకె యస్ అనేది వేదాలు, ఉపనిషత్తులు, ఆయుర్వేదం, యోగం, గణితం, ఖగోళశాస్త్రం వంటి శాస్త్రాల సమాహారం. వీటిని విద్యా పాఠ్యాంశాల్లో చేర్చడం వల్ల విద్యార్థులలో పరిశోధనా దృక్పథం పెరిగి, సృజనాత్మకత పెంపొందుతుంది అన్నారు. రిజిస్ట్రార్ డా. కె. సునీత మాట్లాడుతూ.. ఐకెఎస్ సమన్వయం విద్యార్థులలో సమగ్రత, సాంస్కృతిక అవగాహన పెంపొందించడంలో దోహదం చేస్తుందని పేర్కొన్నారు. ఆచార్య బి.రమేష్ బాబు మాట్లాడుతూ.. భారతీయ జ్ఞాన సంపదను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మేళవించడం ద్వారా విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. డీన్ ఆర్ మరియు డి ఆచార్య సుజా ఎస్. నాయర్ మాట్లాడుతూ.. ఐకెఎస్ ద్వారా విద్యార్థులు సాంకేతిక జ్ఞానంతో పాటు నైతిక, సాంస్కృతిక విలువలతో కూడిన సమగ్ర వ్యక్తిత్వాన్ని పొందగలరని అన్నారు. ప్యానల్ చర్చలో విద్యావేత్తలు, చరిత్రకారులు, ఆయుర్వేద నిపుణులు, పరిశోధకులు పాల్గొని ఐకెఎస్ చరిత్రాత్మక ప్రాముఖ్యత, ఆధునిక సమాజంలో అన్వయం, సవాళ్లు, భవిష్యత్ మార్గదర్శకాలపై చర్చించారు. ఎన్ఈపి నోడల్ ఆఫీసర్ డా. ఆర్.మధుమతి, యూటీఎస్ఏ హెచ్ నోడల్ ఆఫీసర్ డా. జి. విజయలక్ష్మి, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్. విజయ తదితరులు కూడా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డా. జె.విజయ, డా. బివి సుబ్బారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొండ్లపూడిలో పొలంపిలుస్తుంది కార్యక్రమం




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం కొండ్లపూడి గ్రామంలో పొలం పిలుస్తుంది, అధిక యూరియా వాడడం వలన కలుగు అనర్థాలు గురించి రైతులకు వివరించి గ్రామంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. రైతులు ఎకరాకి 45 కేజీల నత్రజని మాత్రమే వాడవలనని ఈ నలభై ఐదు కేజీల నత్రజని 100 కేజీల యూరియాలో ఉంటుందని కావున రైతులు ఎకరానికి రెండు నుంచి మూడు బస్తాల వరకు మాత్రమే యూరియా వాడవలనని తెలియజేయడం జరిగింది. అంతకుమించి ఎక్కువ యూరియా వాడుట వలన భూమి గుల్ల భారీ దిగుబడులు తగ్గుతాయని తెలియజేసినారు. ప్రతి రైతు విధిగా పచ్చిరొట్ట ఎరువులు వేసుకోవాలని తద్వారా భూమిలోని సేంద్రీయ కర్బనం శాతం పెంపొందించి వేసిన రసాయనకి ఎరువులు మొక్కకు అందుబాటులో ఉంచుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు బి.శ్రీదేవి మండల వ్యవసాయ అధికారి ఎస్వి నాగమోహన్ గ్రామ విస్తరణ అధికారి పుష్ప సేంద్రియ వ్యవసాయం సంబంధించి నిర్మల, నందిని నాగేశ్వరరావు, గ్రామ రైతులు విజయ్ కుమార్ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ చైర్ పర్సన్‌ను కలిసిన పీఆర్ ఎస్ఈ



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మని చైర్ పర్సన్ చాంబర్ నందు మంగళవారం ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన నెల్లూరు జిల్లా పంచాయతీరాజ్ పర్యవేక్షక ఇంజనీర్ వై.కోటేశ్వ రరావు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాల్లో వివిధ గ్రాంట్‌లు కింద మంజూరైన పనులు పురోగతిపై చర్చించడం జరిగింది.

### బహిరంగ సభకు బస్సులు..

# ఇబ్బందుల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు



**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు జైకరంగా జరిగినందుకు అనంతపురంలో బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరిగింది. అయితే ఈ బహిరంగ సభకు రాష్ట్రంలో అన్ని బస్సుల డిపోల నుండి ప్రజలను తరలించుటకు అనంతపురం బయలుదేరాయి. అయితే మంగళవారం కావలి పట్టణంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థుల పరిస్థితి మరి ఇబ్బందికరంగా తయారడం జరిగింది. కొందరు ఉపాధ్యాయులు బస్సు లేనందువల్ల ఈ దినం సెలవు పెట్టుకొని వలసి వచ్చినది కొందరైతే ఆటోలకు తప్పనిసరి పరిస్థితుల్లో వెళ్లారు. విద్యార్థుల పరిస్థితి కూడా అదే విధంగా తయారైంది. కావలి నుండి ఒట్టురు మోడల్ స్కూల్‌కు సుమారు 200మంది పైగా విద్యార్థులు 20 మంది పైగా ఉపాధ్యాయులు నిత్యం ప్రయాణం చేస్తా ఉంటారు. బస్సులు లేకపోవడంతో వారికి ఏమి తోచక దిక్కులను పరిస్థితి తయారయింది. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వం వైఖరిపై ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యంపై తీవ్రంగా నిరసనను వ్యక్తపరిచారు. సుమారు 3రోజుల పాటు బస్సులు రావని తమ పిల్లలు స్కూల్‌కి వెళ్లడానికి ఆటోలకు ప్రయాణంలో ప్రమాదాలు జరుగుతాయని, భయంతో బిక్కుబిక్కుమంటూ భరించలేమని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. కొంతమంది ఆర్థిక పరిస్థితి ఎలా చేయాలనే ఉద్దేశంతో అయోమయంలో కొంతమంది ఉండడం జరిగింది. ఇటువంటి పరిస్థితులు రాకుండా ప్రభుత్వం ముందుగానే ఒక ప్రణాళిక ప్రకారం చేయాల్సింది పోయి విద్యార్థులను, ఉపాధ్యాయులను ఈ విధంగా ఇబ్బంది పెట్టడం సరైనది కాదని, ఆర్టీసీ ప్రభుత్వ విధానాలపై తల్లిదండ్రులు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఖాదర్బాషా, కరవది భాస్కర్, ప్రవీణ్, వెంకటేశ్వర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.

## కేతా, సుంకరలకు సన్మానాలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండల తెలుగుదేశం అధ్యక్షుడు సుంకర పెంచలచౌదరి, సీనియర్ తెలుగుదేశం నాయకుడు కేతా విజయభాస్కరరెడ్డిలను మంగళవారం మండలంలోని అశ్వనీపురంకు చెందిన షేక్ మెహరున్నీసా ఘనంగా సన్మానించారు. కేతా, సుంకరల చొరవతో మెహరున్నాసాకు స్త్రీనిధి సంస్థలో గ్రామ ఆర్గనైజింగ్ అసిస్టెంట్‌గా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగం లభిచింది. దాంతో ఆమె వారికి కృతజ్ఞతలు తెలిపి శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. సుంకరపెంచలచౌదరి, కేతా విజయభాస్కరరెడ్డికి, మండల తెలుగుదేశం ప్రధానకార్యదర్శి డాక్టర్ తూమాటి శశిధర్‌రెడ్డి, టిడిపి గ్రామ కమిటీ ప్రధానకార్యదర్శి షేక్ ఖాజావలికి, యూనిట్ ఇన్‌చార్జ్, రాష్ట్ర కాపుసంఘ జిల్లా అధ్యక్షుడు కొండ్రెడ్డి రమణారెడ్డికి, యువనాయకుడు వీరపురెడ్డి సుదర్శన్‌రెడ్డికి మెహరున్నీసా కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి కార్యదర్శి షేక్ ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ వసతి గృహాలు సందర్శన



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలను మంగళవారం జిల్లా సాంఘిక సంక్షేమ, సాధికారిక అధికారినీ కే.శోభారాణి సందర్శించారు. వింజమూరులోని ఎస్సీ బాలికల బాలుర వసతి గృహాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో భోజనం మెనూ ప్రకారం అందుతుందా లేదా అని వసతులు సరిగా ఉన్నాయా లేవా అని ఆరా తీశారు. ఈ సంవత్సరం పదో తరగతి చదువుతున్న విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని అందుకు తగిన విధంగా చదవాలన్నారు బాలికల వసతి గృహంలోని విద్యార్థినులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. అనంతరం స్థానిక వివేకానంద కళాశాలలో సచివాలయ వెల్ఫేర్ సహాయకులు కళాశాల ప్రిన్సిపాల్తో నిర్వహించిన కార్యక్రమంలో పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తులు, ఆరు దశల ప్రక్రియను వివరించారు. అందులో నాలుగు చక్రాల వాహనం ఉండకూడదని మెట్ట పది ఎకరాల లోపు మాగాని రెండున్నర ఎకరాల లోపు ఉండాలి అన్నారు ఆదాయ పన్ను చెల్లించేవారు అనరులుగా తెలిపారు. అలాగే 300యూనిట్లు లోపు విద్యుత్ వినియోగం ఉండాలన్నారు పట్టణంలో 1500 చదరపు అడుగులు నివాస స్థలం లోపు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జయంత్ రెడ్డి ఏఎస్‌డబ్ల్యుఓ కే.రమణారెడ్డి సంక్షేమ అధికారులు భారతి భాస్కర్ లు విద్యార్థినీ విద్యార్థులు ఉన్నారు.

## సర్వే వివరాలను పక్కాగా నమోదు చేయాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఆరు రెవెన్యూ గ్రామాల్లో జరుగుతున్న స్వామిత్వ సర్వే వివరాలను సర్వే బృంద సభ్యులు యాప్లో పక్కాగా నమోదు చేయాలని డిప్యూటీ ఎంపీడీవో షేక్ కరీముల్లా సూచించారు. మంగళవారం స్థానిక స్త్రీశక్తి భవనంలో సర్వే బృందం సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామిత్వ సర్వేలో భాగంగా సేకరించిన నివాసాలు, ఖాళీ స్థలాల కొలతలను పక్కాగా ఫోటోలతో సహా యాప్లో అప్లోడ్ చేయాలన్నారు. ఈ సర్వే ద్వారా ప్రజల ఆస్తులకు భరోసా లభిస్తుందని, సర్వే సభ్యులకు సహకరించాలని ఆయన కోరారు.

# పోరుబాటకు కదం తొక్కిన వైసీపీ నాయకులు

## కావలి ఆర్డీఓకి వినతిపత్రాన్ని అందించిన మేకపాటి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో మంగళవారం రైతు పోరుబాట యాత్ర వైఎస్ ఆర్సిపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. రాష్ట్ర వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రైతులకు సకాలంలో ఎన్‌డిఏ ప్రభుత్వం యూరియాను అందించ కుండా బ్లాక్ మార్కెట్కు తరలించారని ఈ విషయంలో రైతులకి న్యాయం చేయాలని తగినంత యూరియాని రైతులకు ఇవ్వాలని ఉద్దేశంతో తలపెట్టిన రైతు పోరు యాత్రను డివిజన్ హెడ్ క్వార్టర్‌లో ఈ యాత్రను నిర్వహించాలని ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని కావలి డివిజన్ కార్యాలయంలో నిర్వహించారు. మొదటిగా ఆర్ఎస్ఆర్ కళ్యాణ మండపంలో డివిజన్ పరిధిలో వైఎస్ ఆర్సిపి నాయకులు రైతులు చేరుకొని అక్కడి నుండి ర్యాలీగా పోలీసులు ప్రతిఘటించినప్పటికీ కూడా శాంతియుతంగా ఆర్డిఓ కార్యాలయానికి చేరుకొని ఆర్డిఓ కి వినతి పత్రాన్ని అందించారు. అనంతరం ఆర్డిఓ కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ మోస పూరితమైన వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత చేసిన వాగ్దానాలు నెరవేర్చటలేదని, రైతుల పట్ల నిర్లక్ష్యాన్ని చూపుతోందని వారు తెలిపారు. అలాగే రైతుల పట్ల తెలుగుదేశం ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని వ్యతిరేకిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న మోసపూరితమైన వాగ్దానాలను మానుకొని ప్రజలకు వాగ్దానం చేసిన రీతిగా పథకాలు అమలు చేయాలని లేకపోతే నిరంతరం ప్రజల పక్షాన ఇలాగే పోరాడుతూ ఉంటామని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు మేకపాటి రాజగోపాల్ రెడ్డి, జడ్పిటిసి, ఎంపీటీసీలు, నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకులు కౌన్సిలర్స్, జడ్పిటిసిలు, కార్యకర్తలు, ప్రజలు, రైతులు పాల్గొని పాల్గొన్నారు.

## అక్రమ వ్యాపారులపై..

# కమర్షియల్ టాక్స్, ఏసీబీ అధికారులు శ్రద్ధ పెట్టాలి



**కావలి, మేజర్‌న్యూస్ :** పట్టణంలో లైసెన్సులు లేకుండా అక్రమ వ్యాపారస్తులు రోజురోజుకీ తమ చీకటి వ్యాపారాలను పెంచుకుంటూ లక్షల్లో ఆదాయాన్ని పొందుతూ, ప్రభుత్వానికి కట్టవలసిన టాక్స్ మరి ఏ ఇతర పన్ను విధానాలను కూడా చెల్లించకుండా వ్యాపారాలు చేసు కుంటున్నారు. పట్టణంలో ట్రంకు రోడ్లో ఉన్న పైపుల ఏజెన్సీ గత కొన్ని సంవత్సరాలుగా లైసెన్సు లేకుండా ఫ్యాక్టరీలు నిర్మించి నెలకి సుమారు లక్షల్లో ఆదాయాన్ని పొందుతూ, ప్రభుత్వానికి చెల్లించవలసిన పన్నులు చెల్లించ కుండా ్న ప్పించుకుని తిరుగుతున్న వీరుపై కాస్త సేల్ టాక్స్, ఏసీబీ అధికారులు శ్రద్ధ పెట్టాలని కోరుతున్నారు. సుమారు ఒక నెలకి 50లక్షలు నుండి రెండు కోట్ల రూపాయల వరకు ఇక్కడ వ్యాపారం లావాదేవులు జరుగుతుంటాయి కానీ ప్రభుత్వానికి మాత్రం కట్టవలసిన పన్నులు కట్టకుండా తప్పించుకుని తిరుగుతున్నారు. సంబంధిత సేల్ టాక్స్ అధికారులు మాత్రం మాకు సంబంధం లేదన్నట్టుగా ఉంటున్నారు. ఏదైనా సామాన్య మానవుడు ఒక ఆటోలో పైపులు తీసు కెళ్తుంటే వాటిని మాత్రం పట్టుకొని ఫైన్లు కట్టిం చుకుంటుంటారు. ఈ లక్షల్లో, కోట్లల్లో చేసే వ్యాపారస్తులు మాత్రం ఎందుకో ఇంత ఉదాసీనత ఎందుకని వినియోగదారులు పట్టణ ప్రజల ప్రశ్న. ఈ వ్యాపారస్తులపై అధికారులు కాస్త శ్రద్ధ పెట్టాలని, ప్రభుత్వానికి చెల్లించవలసిన టాక్స్ మరి ఏ ఇతర పన్నులను కట్టించాలని కోరుచున్నారు.

# ఎంపీడీఓ కె.శ్రీనివాసులురెడ్డికి సన్మానం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం చింతలపాలెం బీసీ కాలనీ వాసులు గత మూడు నెలలుగా త్రాగునీటి సమస్యతో సతమతమవుతూ సోమవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.. ఈ సందర్భంగా ఎంపీడీవో కే శ్రీనివాసరెడ్డి కాలనీవాసులతో ఒకటి రెండు రోజులలో బోరు వేయిస్తానని హామీ ఇవ్వడంతో కాలనీవాసులు ఆందోళన విరమించారు ఈ నేపథ్యంలో సోమవారం సాయంత్రమే బోరు వేయించడంతో నీరు పుష్కలంగా రావడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం ఎంపీడీవో కార్యాలయాన్ని చేరుకుని ఎంపీడీవోని శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ప్రస్తుతం వేయించిన ఈ బోరుకు మోటార్ బిగించి తమ కాలనీవాసులకు త్రాగేందుకు ఇతర అవసరాలకు ఉపయోగించుకునే విధంగా అధికారులు చూడాలని మరల ఈ బోర్ నీటిని ప్రధాన పైపులైనుకు కనెక్షన్ ఇచ్చినట్లయితే తాము తిరిగి ఇబ్బందులు పడే పరిస్థితులు ఏర్పడతాయని వారు తెలిపారు. అందుకు ఎంపీడీవో స్పందించి మీ కాలనీ అవసరాల కొరకు మాత్రమే బోరు బోరు ఉపయోగిస్తామని తెలిపారు. ఆనందం వ్యక్తం చేశారు. అలాగే తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి ను చింతలపాలెంబీసీ కాలనీవాసులు కలిసి బోరు ఏర్పాటుకు అలాగే విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేయించినందుకు ఆనందంతో ఆయనను కూడా శాలువా పూలమాలతో సన్మానించారు ఈ సందర్భంగా కన్వీనర్ నర్సారెడ్డి మాట్లాడుతూ ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు తన వంతు కృషి చేశానని తెలిపారు. నిరంతరం నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు ఎప్పుడు అండగా ఉండాలని ఆయన కోరారు. త్వరలోనే గ్రామంలో కనీస మౌలిక వసతులను కల్పించేందుకు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఉన్నారు.

## చిన్నారులకు ఆర్థికసాయంపై నేతల హర్షం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని అప్పసముద్రం గ్రామంలో వినాయక విగ్రహా నివ జ్జనోత్సవంలో బాణసంచా పేలి తీవ్ర గాయాలైన చిన్నారుల ఘటనను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి ఆర్థికసాయం మంజూరు చేయడం పట్ల టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నెబోయిన చెంచలబాబుయాదవ్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి, మండల టీడీపీ కన్వీనర్ చింతన బోయిన బయ్యన్న, మాజీ ఎంపీపీ శ్రీకుర్తి రవీంద్రబాబు, టీఎన్టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు బొజ్జా శ్రీనివాసులు, టీడీపీ నాయకుడు తుమ్మల కిరణాబాబు ఓ సంయుక్త ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

## డిగ్రీ ఫలితాల్లో విజ్ఞాన్ డిగ్రీ కళాశాల విద్యార్థుల హవా



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి యూనివర్సిటీ నిన్న విడుదల చేసిన డిగ్రీ ఫస్ట్ ఇయర్ రెండవ సెమిస్టర్ పరీక్షా ఫలితాల్లో పొదలకూరు పట్టణంలోని విజ్ఞాన్ డిగ్రీ కళాశాల విద్యార్థులు మండల ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించి హవా కొనసాగించారు. బీఎస్సీ కంప్యూటర్స్ గ్రూప్ నందు వాకాటి.పూజశ్రీ 9.57 జీపీఏతో మండలం ఫస్ట్ సాధించగా, పి.అనూష 9.44 జీపీఏతో మండల ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది. అలాగే బీకాం కంప్యూటర్స్ గ్రూప్‌లో అన్నం మోహిత 9.12 జీపీఏతో కాలేజీ ఫస్ట్‌తోపాటు, మండల సెకండ్ లో నిలువగా, అచ్చి.ఆమని 9.08 జీపీఏతో కాలేజీ సెకండ్‌గా నిలిచింది. బీఎస్సీలో కె.శశికళ 9.29 జీపీఏతో కళాశాల తృతీయ స్థానం కైవసం చేసుకుంది. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులను, అధ్యాపకులను కళాశాల యాజమాన్యం మంగళవారం కాలేజీలో ఏర్పాటు చేసిన అభినందన సభలో అభినందించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను శాలువాతో సత్కరించి, స్వీట్ బాక్స్ అందించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి నారాయణరెడ్డి ,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఏ. సుబ్బారావు, అకడమిక్ ఇంచార్జ్ సీ.హెచ్.కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ ఏ.చంద్రశేఖర్ అధ్యాపకులు ప్రతాప్, దేవళ్ళ కృష్ణ, శ్రీనివాసులు, సుధాకర్, నాగమ్మ, మనోహర్, సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్ ఎదుట ప్రతినిత్యం ఇబ్బందిగా ఉన్న మలుపు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని ఎల్ఆర్‌పల్లిలో పోలీస్‌స్టేషన్ ఎదుట మలుపు ప్రతినిత్యం వాహనకార్లుకు అత్యంత ఇబ్బందికరంగా ఉంటూ ప్రమాదకర పరిస్థితి కలుగుతుంది. ఎల్‌ఆకారపు మలుపు కాగా రోడ్డు వెడల్పుగా లేనందున అక్కడ వాహనాలు ఎదురెదురుగా వచ్చిన సమయంలో వాహనాల డ్రైవర్లు తీవ్రంగా ఇబ్బంది పడుతుండడంతోపాటు ద్విచక్రవాహనకారులు, పాదచారులు ప్రమాదకర పరిస్థితిని ఎదుర్కొంటుంటారు. మలుపు పెద్దది కాగా అక్కడ వాహనాలకు అనుకూలంగా రోడ్డు నిర్మించలేదు. మలుపుకు ఒకవైపు కాలువ ఉండగా ఆకాలువపై రోడ్డును విస్తరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆవలివైపు రోడ్డును మరింతగా విస్తరించాల్సిన అవసరం ఉంది. ప్రతినిత్యంత అక్కడ వాహనాలు ఎదురునిలిచి డ్రైవర్లు ఇబ్బందిపడుతుండగా ట్రాపిక్ స్థంబిస్తుంటుంది. ఇంతటి ఇబ్బందికర పరిస్థితి కలిగిన ఈమార్గంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. ఇబ్బందిని చూస్తుంటారు. కానీ ఎవరికి కూడా ఈపరిస్థితిని చక్కదిద్దాలని, ఇబ్బందులు తొలగించాలనే ఆలోచనే రాకపోతుండడం గమనార్హం. ఇప్పటికైనా స్పందించి ఈమలుపు వద్ద రోడ్డును విస్తరించి వాహనాలకు ఇబ్బందిలేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

# మనుగడకోసమే వైసీపీ ఉద్యమాలు



- రైతులపట్ల కపటప్రేమ
- ఆత్మకూరులో అభివృద్ధి సాధించారా
- తెలుగుదేశం నాయకులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రజలచేత గత ఎన్నికల్లో తిరస్కరించబడిన వెస్‌ఆర్‌కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ పార్టీ మనుగడకోసమే ఆందోళనలు, ఉద్యమాలు, కూటమి ప్రభుత్వంపై బురదచల్లే కార్యక్రమాలు చేస్తున్నారని ఆత్మకూరుకు చెందిన తెలుగుదేశం నాయకులు తీవ్రంగా విమర్శించారు. మంగళవారం ఆత్మకూరులో యూరియా కొరత అంటూ అన్నదాతపోరు పేరుతో వైసిపికి మాజీ ఎమ్మెల్యే, నాయకులు ధర్నా,ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. కాగా తెలుగుదేశం నాయకులు స్ధానిక ఎల్‌ఆర్‌పల్లిలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైసిపిపై తీవ్రంగా ధ్వజమెత్తారు. మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో రైతులకు సమృద్ధిగా యూరియాను సమకూర్చారన్నారు. ధాన్యంకొనుగోలు చేసిన గత వైసిపి ప్రభుత్వం ఏడాదికికూడా నగదును చెల్లించలేదని, తమ ప్రభుత్వం ధాన్యంకొనుగోలు చేసిన 24గంటల్లోనే నగదు చెల్లించారన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో యూరియా కొరత లేకుండేలా రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చర్యలు తీసుకున్నారని, ఆనం సారధ్యంలో ఆత్మకూరులో అనూహ్య అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని కేతా పేర్కొన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ మాట్లాడుతూ.. తమ ప్రభుత్వంపై వైసిపి నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని, ప్రజలు నమ్మబోరన్నారు. పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి మాట్లాడుతూ యూరియాకొరత, ధాన్యంకు గిట్టుబాటుధరలు అంటూ వైసిపి గగ్గోలుపెట్టం హాస్యాస్పదంగా ఉందన్నారు. తమ ప్రభుత్వం యూరియాను సక్రమంగా అందించారని, కొందరు రైతులు అధికంగా నిల్వలు చేసుకొని కృత్రిమ కొరత సృష్టించారన్నారు. ధాన్యంకు తమ ప్రభుత్వం గిట్టుబాటు ధర ఇవ్వడంతోపాటు 24గంటల్లోనే రైతులకు నగదు జమచేసిందన్నారు. తమ ప్రభుత్వం అన్నీ సక్రమంగా చేస్తున్నా, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అనూహ్యంగా చేస్తుండగా వైసిపి నాయకులు అవాస్తవ ఆరోపణలతో తమ పార్టీని ప్రజలు మరిచిపోతున్నారన్న యోచనతో ఇలాంటి ఆందోళనలకు దిగుతున్నారని ఆయన విమర్శించారు. ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్ళి సమస్యలు గురించి ప్రస్థావించవచ్చుకదా, అక్కడికి వెళ్ళేందుకు భయపడి వెలుపల అవాస్థవాలను చెబుతూ ప్రజలను మభ్యపెట్టేందుకు యత్నిస్తున్నారని, ప్రజలు నమ్మేపరిస్థితిలో లేరని చంద్రారెడ్డి పేర్కొన్నారు. మంత్రి ఆనం ఆధ్వర్యంలో ఆత్మకూరు నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందని చంద్రారెడ్డి పేర్కొన్నారు. .మండల తెలుగుదేశం అధ్యక్షుడు సుంకర పెంచలచౌదరి మాట్లాడుతూ వైసిపి నాయకులకు ప్రొద్దుపోక ఆందోళనలకు దిగుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలు తిరస్కరించాక అప్పుడప్పుడూ చుట్టపుచూపుగా వచ్చి ఇలాంటి కార్యక్రమాలు చేపడితే ప్రజలు నమ్ముతారా అని ఆయన ప్రశ్నించారు. మున్సిపల్ కౌన్సిలర్ సూరాభాస్కరరెడ్డి మాట్లాడుతూ వైసిపిని ప్రజలు మరిచిపోయారని, ఎన్నికల్లో 11సీట్లకే పరిమితం చేశారని, పులివెందుల జెడ్పిటిసి ఉప ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పారని, అయినా ఇంకా నిరాధార, అవాస్తవాలతో ధర్నాలు, ఆందోళనలు అనడం హాస్యాస్పందంగా ఉందని విమర్శించారు. యూరియా కొరత, ధాన్యంకు గిట్టుబాటు ధరలేదనడం అవాస్తవమని, ఇలాంటి చౌకబారు విమర్శలను ప్రజలు త్రిప్పికొడతారని సూరా పేర్కొన్నారు. తమ మంత్రి ఆనం సారధ్యంలో ఆత్మకూరులో అభివృద్ధి పరుగులు తీస్తుందని, మేకపాటి సోదరుల పదేళ్ళ హయాంలో పలానా అభివృద్ధి చేశామని చెప్పగలరా అని ఆయన సవాల్ చేశారు. స్ధానిక ఎస్‌ఎఫ్‌ఎస్‌సిఎస్ చైర్మెన్ పరిటాల సత్యనారాయణ మాట్లాడుతూ వైసిపి నాయకులు యూరియా కొరత అంటూ ఆందోళన చేయడం అర్ధరహితమని, రైతులకు యూరియా అవసరంమేరకు తమ ప్రభుత్వం అందించిందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర తెలుగుమహిళ నాయకురాలు పులిమి శైలజారెడ్డి, సీనియర్ టిడిపి నాయకుడు కేతా విజయభాస్కరరెడ్డి, కౌన్సిలర్లు పొడమేకల పెంచలయ్య యాదవ్, గంధళ్ళ వేణు, దగ్గుమాటి శివకోటారెడ్డి, జిల్లా తెలుగుయువత నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, జిల్లా తెలుగురైతు నాయకుడు మద్దినేని నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో అంగన్‌వాడీ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం డివిజన్‌స్థాయిలో అంగన్‌వాడీపోస్టుల ఖాళీలకు దరఖాస్తులు చేసిన అభ్యర్ధులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఆర్డీవో భూమిరెడ్డి పావని ఆధ్వర్యంలో ఐసిడిఎస్ ప్రాజెక్టుడైరెక్టర్ బి.హేనాసుజన్, కమిటీ సభ్యులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఆత్మకూరు, అనంతసాగరం, రాపూరు, ఉదయగిరి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఆత్మకూరు, ఏఎస్‌పేట, సంగం, చేజర్ల, అనంతసాగరం, మర్రిపాడు, కలువాయి, ఉదయగిరి, సీతారామపురం తదితర మండలాలకు చెందిన అంగన్‌వాడీ, కార్యకర్తలు సహాయకులు పోస్టుల ఖాళీలకు ఇటీవల నోటిఫికేషన్ జారీచేయగా అర్హులు దరఖాస్తులు చేసుకున్నారు. వారందరికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఆర్డీవో పావని, పిడి హేనాసుజన్, స్తానిక అర్బన్ పి.హెచ్.సి వైద్యాధికారిణి డాక్టర్ షేక్ అస్మా, సిడిపివోలు పి.సునీలత (ఆత్మకూరు), ఎం.పద్మావతి(అనంతసాగరం), సునంద(రాపూరు), పుణ్యవతి (ఉదయగిరి)లు ఇంటర్వ్యూలు నిర్వహించారు. సర్టిఫికేట్లను పరిశీలించారు. మొత్తం డివిజన్ స్థాయిలో దాదాపు 80మంది దరఖాస్తులు చేసుకోగా 64మంది హాజరయ్యారు. ఆత్మకూరు ప్రాజెక్టు పరిధిలోని 4 అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టులకుగాను 11మంది దరఖాస్తులు చేయగా అందరూ హాజరయ్యారు. 16హెల్పర్ పోస్టులకుగాను 30మంది దరఖాస్తులు చేయగా 28మంది హాజరయ్యారని స్థానిక ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత వివరించారు. సిడిపివో సునీలత ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలకు అన్నీ ఏర్పాట్లు గావించి పర్యవేక్షించారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు జి.కస్తూరి, డి.శ్రీదేవి, పద్మ, రమాదేవి, ఎన్.కేశవనారాయణమ్మ తదితరులు, అభ్యర్థులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని 15వ వార్డు ఎస్సీ కాలనీలో పోతిపోగు వెంకటేశ్వర్లు ఉత్తర క్రియల కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నెల్లూరు పార్లమెంటు తెలుగు రైతు ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరి నాయుడు ఉత్తర క్రియల్లో పాల్గొని వారి కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పో తిపోగు బుల్లోడు, బోయిన మాధవ, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా సరఫరాలో కూటమి ప్రభుత్వం విఫలం









- ధాన్యంకు లభించని గిట్టుబాటు ధరలు
- ధర్నాలో మాజీ ఎమ్మెల్యే 'మేకపాటి'

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో రైతులకు యూరియా అందించడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం ఆత్మకూరులో వైసిపి అధినేత జగన్మోహన్‌రెడ్డి పిలుపుమేరకుఅన్నదాతపోరు కార్యక్రమాన్ని నిర్వహించారు. స్ధానిక మున్సిపల్ బస్టాండువద్ద విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు ధర్నా నిర్వహించారు. తొలుత విక్రమ్‌రెడ్డి డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కడనుండి జెఆర్‌పేట, బిఎస్‌ఆర్‌సెంటర్, సోమశిలరోడ్డుసెంటర్, ఎల్‌ఆర్‌పల్లిలమీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులు, బ్యానర్లుచేతబూని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీవో భూమిరెడ్డి పావనికి ఒక వినతిపత్రం అందజేసి యూరియా కొరత, ధాన్యంకు గిట్టుబాటు ధరలు లభించకపోవడం గురించి మాజీ ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ఆర్డీవోకు వివరించారు. తదుపరి విక్రమ్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. రైతులకు అవసరమైన యూరియాను ప్రభుత్వం అందించలేదని, రైతులు తీవ్రంగా ఇబ్బందిపడ్డారని పేర్కొన్నారు. రైతులు పండించిన ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లభించడంలేదని, ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. రైతులకు ఎరువులు అందించకుండా ప్రక్కదారిపట్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ధాన్యానికి తగిన గిట్టుబాటు ధరలభించేలా చర్యలు తీసుకోవాలని, వెంటనే ధన్యాం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, రైతులకు ఉచితభీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలపక్షాన నిరసనలు తెలిపేందుకు కూడా ప్రభుత్వం అనుమతులు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. ప్రజాఉద్యమాలకు కూడా ఆంక్షలు అత్యంత విచారకరమని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, పట్టణ వైసిపి అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, వైసిపి మున్సిపల్ విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి అల్లారెడ్డి ఆనందరెడ్డి, ఆత్మకూరు మండల జెడ్పిటిసి సభ్యురాలు పెమ్మసాని ప్రసన్నలక్ష్మి,మర్రిపాడు మండల వైసిపి అధ్యక్షుడు చెన్ను వెంకటేశ్వర్లురెడ్డి, మండల వైసిపి నాయకుడు గంగవరపు శ్రీనివాసులునాయుడు, ఆత్మకూరు మండల వైసిపి అధ్యక్షుడు చిట్టమూరు జితేంద్రనాథ్‌రెడ్డి, సంగం మండల వైసిపి నాయకుడు కంతాబత్తిన రఘునాథ్‌రెడ్డి, వైసిపి ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు, జిల్లా వైసిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి పులిమి రమేష్‌రెడ్డి, నియోజకవర్గవైసిపి పంచాయతీరాజ్ విభాగం కన్వీనర్ బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డి, మున్సిపల్ విభాగం కన్వీనర్ చెరుకూరు కామాక్షయ్యనాయుడు, నాయకులు ముజీబుల్లా, సురేంద్రరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, నారాయణరెడ్డి, తోడేటి మణి, కొండా చినవెంకటేశ్వర్లు, జమ్రు, సుబ్రహ్మణ్యంరెడ్డి, విష్ణు, గోవర్ధన్, కల్పనారెడ్డి, వెంకటేశ్వర్లు, సుబ్బారెడ్డి నియోజకవర్గంలోని అన్ని మండలాల వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# క్షతగాత్రులను ఆదుకునేందుకు సీఎంని కలిసిన ఎమ్మెల్యే కాకర్ల

- చిన్నారుల ప్రమాద విషయం తెలుసుకుని చలించిపోయిన సీఎం
- ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయం ప్రకటన



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి నియోజకవర్గ ప్రజల పట్ల ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆపద్బాంధవుడుగా నిలిచి అభన్న హస్తం అందిస్తున్నారు. అనేక సందర్భాలలో జరిగిన ప్రమాదాలను తెలుసుకొని నేరుగా వారిని కలుసుకొని కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందించడమే కాకుండా, మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ఎమ్మెల్యే కృషి చేశారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయగిరి మండలం అప్పసముద్రం గ్రామంలో మూడవ రోజు నిమజ్జనం కార్యక్రమంలో బాణా సంచాలు పేలి 9 మంది చిన్నారులకు ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి, ఆర్థిక సహాయం కూడా అందించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచనలు చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి జరిగిన ప్రమాద విషయాన్ని వివరించడం జరిగింది. వెంటనే చలించి పోయిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక్కొక్క చిన్నారికి రెండు లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రమాదం ఎలా జరిగింది అనే దాని కంటే, ఇకముందు ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖ అధికారులకు తెలియజేసినట్లు తెలిపారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు కోరుకుంటుందని, సంఘటన విషయం తెలిపిన వెంటనే 9 మంది చిన్నారులకు 18 లక్షలు సీఎం సహాయ నిధి నుండి మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా చిన్నారుల కుటుంబాల నివాసాలకు వెళ్లి చిన్నారులను కలిసి వారి యోగక్షేమాలు తెలుసుకొని ప్రభుత్వం ద్వారా వచ్చిన సహాయాన్ని అందజేస్తానని ఎమ్మెల్యే తెలియజేశారు. అదేవిధంగా ప్రముఖ వైద్యుడు రవి అవసరమైన చిన్నారులకు ప్లాస్టిక్ సర్జరీ చేసేందుకు కూడా ముందుకు వచ్చారని, అవసరమైన వారికి సర్జరీ చేయించేందుకు కూడా కృషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గంలో ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని, అందుకు ప్రజలు కూడా సహకరించాలని నియోజకవర్గ ప్రజలకు అధికారులకు, తెలియజేశారు. చిన్నారులకు ఆర్థిక సహాయం చేయించిన కాకర్ల సురేష్ కు మండల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

సూర్య

విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు
9000118811, 9000483583

# రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పూర్తి స్థాయిలో పనిచేయాలి : కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ రెవెన్యూ విభాగం వారాంతపు సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం నిర్వహించారు. పై సమీక్ష సమావేశంలో భాగంగా సర్వీస్ రిక్వెస్ట్‌లను నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలని, అదేవిధంగా ఐజిఆర్ఎస్ అప్లికేషన్లను బియాండ్ ఎస్ఎల్ఎ లోపు వెరిఫై చేసి నెక్స్ట్ లెవెల్ అధికారికి పంపించాలని సూచించారు. సచివాలయ పరిధిలోని నూతనంగా నిర్మించిన భవనాలు అదనపు అంతస్తులు నిర్మాణాలను ఖాళీ స్థలములను గుర్తించి టాక్స్ పరిధిలోకి తీసుకురావాలని ఆదేశించారు. డబుల్ ఎంట్రీ, నాట్ ట్రేస్డ్, రోడ్డు వైడనింగ్‌కు సంబంధించిన అసెస్మెంట్ల లిస్టులను వెంటనే కార్యాలయానికి అందజేయవలసిందిగా ఆదేశించారు. లోక్ అదాలత్ నోటీసులు జారీ చేసిన వినియోగదారులందరూ శనివారం నేషనల్ లోక్ అదాలత్‌కు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, కోర్టు ప్రాంగణంలో ప్రత్యేక చెల్లింపు కౌంటర్లను ఏర్పాటు చేయవలసిందిగా రెవిన్యూ సిబ్బందిని ఆదేశించారు. నిర్దేశించిన టార్గెట్లను ప్రతి ఒక్క రెవెన్యూ విభాగం అధికారి, వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు వసూలు చేయాలని ఆదేశించారు. ఈ మధ్యకాలంలో మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందు 15 షాపుల యజమానులు బాడుగలు చెల్లించని కారణంగా దుకాణాలను సీజ్ చేసిన వారి వద్ద నుంచి 58 లక్షల రూపాయల బాడుగలు వసూలు చేసిన పలు వురు రెవెన్యూ ఇన్స్పెక్టర్‌లను ఈ సందర్భంగా అభినందించారు.

అందరు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు పూర్తి స్థాయిలో పనిచేయాలని, నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని కమీషనర్ ఆకాంక్షించారు. ఈ సమావేశంలో నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, రెవెన్యూ అధికారులు శ్రీనివాసులు, సమద్, మేనేజర్ రాజేశ్వరి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక రవాణాలో తగిన జాగ్రత్త చర్యలు తీసుకోండి : కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో భవన నిర్మాణాలకు అవసరమైన ఇసుక, మట్టి, డెబ్రిస్ తదితర సామాగ్రి రవాణా సందర్భంలో లారీలు, ట్రిప్పర్లు, ట్రాక్టర్లు, ఎద్దుల బండ్ల నిర్వాహకులు తగిన జాగ్రత్త చర్యలు తీసుకొని రోడ్లపై వాటిని వెదజల్లకుండా తరలించాలని కమిషనర్ వై.ఓ నందన్ సూచించారు. స్థానిక పొట్టేపాలెం రీచ్ నుంచి నగరంలోకి ఇసుకను రవాణా చేస్తున్న ఎడ్లబండ్లను ఆపి వాటి యజమానులతో కమిషనర్ మంగళవారం మాట్లాడారు. రవాణా సమయంలో ఇసుక రోడ్లపై పడకుండా బండికి నలువైపులా చెక్కలను, ఇసుక పైన పట్టాను కప్పుకోవాలని సూచించారు. ఇసుక, ఇతర సామాగ్రి రవాణా సమయంలో నిర్దేశించిన ప్రమాణాలను పాటించకుంటే జరిమానాలు విధిస్తామని కమిషనర్ వారిని హెచ్చరించి నోటీసులు అందజేశారు.

# ఆర్టీసీ డిపోను సందర్శించిన ఎండి ద్వారకా తిరుమలరావు





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఏపిపిటిడి కమీషనర్,రాష్ట్ర ఆర్టీసీ వైస్‌చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సి.హెచ్ ద్వారకా తిరుమలరావు మంగళవారం ఆత్మకూరు ఆర్టీసీ డిపోను సందర్శించారు. ఆర్టీసీ రీజనల్‌చైర్మెన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. డిపో కార్మికులు, సిబ్బందితో కలిసి వారు డిపో ఆవరణలో మొక్కలు నాటారు. డిపో ఉత్తమ ఉద్యోగుల అభినందనసభలో పాల్గొని వారిని అభినందించారు. ఆర్టీసీ సిబ్బందినుద్దేశించి ఆయన ప్రసంగించారు. ఆర్టీసీ స్థలాలను ఓఎస్-15పథకం ద్వారా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. స్త్రీశక్తిపథకంను విజయవంతంగా చేసినందుకు డిపో గ్యారేజి సిబ్బందిని ద్వారకాతిరుమలరావు అభినందించారు. ఉత్తమ ఉద్యోగులు 10మందిని ఆయన సన్మానించి ప్రశాంశాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఈడీ అప్పలరాజు, ఈడీ నాగేంద్రప్రసాద్, డిటిపివో షమీద్‌లు ప్రసంగించారు. బిజెపి నాయకులు నైట్ ఎక్స్‌ప్రెస్‌లు ఆత్మకూరు పట్టణంలోకి రానందున ప్రజలు ఇబ్బందిపడుతున్నారని ఎండి దృష్టికి తీసుకెళ్ళారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం.శివకేష్‌యాదవ్, అసిస్టెంట్ మేనేజర్ రాజ్‌కుమార్, మాజీ మార్కెట్‌కమిటీ చైర్మెన్ కుడుముల సుధాకర్‌రెడ్డి, పట్టణ బిజెపి అధ్యక్షుడు నున్నా సంతోష్‌కుమార్, మండల బిజెపి అధ్యక్షుడు వాసిపల్లి సుధాకర్‌రెడ్డి, ఆత్మకూరు సాగునీటి సంఘ ఉపాధ్యక్షుడు దేగా పెంచలరెడ్డి, సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు పోరుకు భారీగా తరలిన కార్యకర్తలు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** గోపన్న పాలెం సర్పంచ్ గండు వెంకటారెడ్డి ఆధ్వర్యంలో వైసిపి పోరు కార్యక్రమానికి గ్రామం నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు హాజరయ్యారు. గోపన పాలెం నుంచి జమ్మలపాలెం వరకు ద్విచక్ర వాహనాల లో వెళ్లిన కార్యకర్తలు జమ్మలపాలెంలోని కళ్యాణ మండపం వద్ద ఉదయగిరి నియోజకవర్గం వైసిపి ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కావలి ఆర్‌డిఓ ఆఫీస్ కు తరలి వెళ్లారు.